జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 14, ఫిబ్రవరి 2026
www.prajajyothinews.com
పేజీలు :10

# అంబీర్ చెరువు అభివృద్ధి కోసం సైబరాబాద్ కమిషనర్‌కు వినతిపత్రం



వివరాలు 3లో..




# చేవెళ్ల పీఠంపై.. కాంగ్రెస్ జెండా

- 18 స్థానాలకు 11 స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ
- బిఆర్ఎస్ 4 బిజెపి 3 స్థానాలలో గెలుపు
- చైర్మన్ పీఠం దేవర సమత వెంకట్ రెడ్డికి



చేవెళ్ల ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):చేవెళ్ల నూతన మున్సిపాలిటీ తొలి సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. మొత్తం 18 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ 11 స్థానాలు దక్కించుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది. బీఆర్ఎస్ పార్టీ 4 స్థానాలు, బీజేపీ 3 స్థానాలతో పరిమితమయ్యాయి. దీంతో మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ ఖాతాలో ఖాయం అయింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుంచే ఉత్కంఠభరితంగా సాగింది. మొదటి రౌండ్‌లో కాంగ్రెస్ 4, బిఆర్ఎస్ 4,బిజెపి 1 స్థానం గెలుపొందాయి. రెండో రౌండ్ వచ్చేసరికి ఫలితాలు అభ్యర్థులు, పార్టీ శ్రేణుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. “గెలుపు నీదా... నాదా...” అన్నట్టుగా హోరాహోరీ పోటీ కనిపించింది. కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీగా గుమికూడిన కార్యకర్తలు ప్రతి రౌండ్ ఫలితాన్ని ఆసక్తిగా వీక్షించారు.మొదటి రౌండ్ నుంచే కాంగ్రెస్ ఆధిక్యం చూపించినప్పటికీ చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది.

## ప్రజాజ్యోతి కథనానికి ‘ఫారెస్ట్’ అధికారుల స్పందన




తలకొండపల్లి ఫిబ్రవరి13 (ప్రజాజ్యోతి): ప్రజాజ్యోతి దినపత్రికలో గురువారం ‘ పచ్చని చెట్లపై గొడ్డలి వేటు’ అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఫారెస్ట్ అధికారులు స్పందించారు.తలకొండపల్లి-మిడ్జిల్ రహదారి మార్గంలో వెల్జాల్ గ్రామ సమీపంలో రహదారికి ఇరువైపులా ఉన్న చెట్ల నరికివేతను ప్రజాజ్యోతి దినపత్రికలో వచ్చిన కథనానికి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎండి అన్వర్ హుస్సేన్ ఖాన్ తమ సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించారు.చెట్లను నరికిన వారిపై

వివరాల4లో..



## వికారాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు మెజారిటీ

### - చైర్మన్‌గా గడ్డం అనన్యకు దారి సుగమం

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి13(ప్రజా జ్యోతి): వికారాబాద్ మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం సాధించింది. మొత్తం 34 వార్డులకు గాను కాంగ్రెస్ 17 స్థానాలు గెలుచుకుని మ్యాజిక్ ఫిగర్‌ను అందుకుంది. బీఆర్ఎస్ 11 వార్డులు, బీజేపీ 4, ఎంఐఎం 1, ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సొంత నియోజకవర్గమైన వికారాబాద్ మున్సిపాలిటీలో ఈసారి ఎన్నికలు అత్యంత రసవత్తరంగా సాగాయి. స్పీకర్ కుమార్తె గడ్డం అనన్యను చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుంచే పోరు హోరాహోరీగా

వివరాలు 5లో..



## ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరిస్తారని మరో మారో ప్రజలు నిరూపించారు

# ఆస్తి తీసుకుని తండ్రిని బయటకు గెంటేసిన కుమార్తెలు

**మారేడుపల్లిలో కలకలం**

**రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి రాజలింగం ఆందోళన**

**- ఆస్తి తిరిగి ఇవ్వాలని డిమాండ్**

**ఆస్తి తిరిగి ఇవ్వాలంటూ పోలీసులను ఆశ్రయించిన రాజలింగం**



**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ లోని మారేడుపల్లి లక్ష్మీనగర్‌లో కన్నతండ్రి సంపాదించిన ఆస్తిని పూర్తిగా స్వాధీనం చేసుకుని ఆయనకు తిండి కూడా పెట్టకుండా ఇంటి బయటకు గెంటేసిన ఘటన బుధవారం రాత్రి స్థానికంగా కలకలం రేపింది. బస్తీలో నివసిస్తున్న మహంకాళి రాజలింగం అనే వ్యక్తి తన ఇద్దరు కుమార్తెలు గత ఐదేళ్లుగా తనను నిర్లక్ష్యం చేస్తున్నారని, కనీసం భోజనం కూడా పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ వారి ఇంటి ముందు ఆందోళన చేపట్టారు. రాజలింగం ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి రిటైర్ అయ్యారు. మారేడుపల్లిలోని 130 గజాల స్థలాన్ని తన ఇద్దరు కుమార్తెలు భాగ్యలక్ష్మి, ఝాన్సీల పేర్లకు రిజిస్టర్ చేసి ఇచ్చినట్లు తెలిపారు. అయితే ఆస్తి తమ పేర్లకు మారిన తర్వాత తనను పట్టించుకోకుండా రోడ్డుపై పడేశారని వాపోయారు. దిక్కుతోచని పరిస్థితిలో ఆయన పోలీసులతో పాటు ఆర్డీఓను సంప్రదించి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. బస్తీ వాసులు రాజలింగంను చేరదీసి తాత్కాలిక ఆశ్రయం కల్పించారు. ఇచ్చిన ఆస్తిని కాపాడకుండా అమ్మేసి, అల్లుడు అప్పులు తీర్చుకుంటానని చెప్పడం సమంజసం కాదని, తన ఆస్తిని తిరిగి తనకే అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆస్తి తిరిగి ఇచ్చే వరకు తన ఆందోళన కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

# శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానంలో నూతన పాలక మండలి సభ్యులు ఎన్నిక

**- శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్, భరత్‌నగర్ కాలనీలోని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానంలో నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బండి రమేష్ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి, సంస్కృతి పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యాల కోసం అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నూతనపాలక మండలి సభ్యులుగా సూర్యనారాయణమూర్తి, బిక్షపతి గౌడ్, సత్యనారాయణ, నాగేంద్రబాబు, వెంకటపతి రాజు, మణెమ్మ తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సదుపాయాల కల్పన, పారదర్శక పరిపాలన కొనసాగించడం తమ ప్రధాన లక్ష్యమని సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు మధుసూదనరావు, చెన్న కేశవులు, వెంకట్ యాదవ్, వెంకటేశ్వర్లు, హనుమంత్ రావు, రామకృష్ణ, రాజు, రవి, అప్నా బజార్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పీఠంపై కాంగ్రెస్ జెండా

**- 18 స్థానాలకు 11 స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ**

**- బిఆర్ఎస్ 4 బిజెపి 3 స్థానాలలో గెలుపు**

**- చైర్మన్ పీఠం దేవర సమత వెంకట్ రెడ్డికి**





**చేవెళ్ల ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నూతన మున్సిపాలిటీ తొలి సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. మొత్తం 18 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ 11 స్థానాలు దక్కించుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది. బీఆర్ఎస్ పార్టీ 4 స్థానాలు, బీజేపీ 3 స్థానాలతో పరిమితమయ్యాయి. దీంతో మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ ఖాతాలో ఖాయం అయింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుంచే ఉత్కంఠభరితంగా సాగింది. మొదటి రౌండ్‌లో కాంగ్రెస్ 4, బిఆర్ఎస్ 4, బిజెపి 1 స్థానం గెలుపొందాయి. రెండో రౌండ్ వచ్చేసరికి ఫలితాలు అభ్యర్థులు, పార్టీ శ్రేణుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. "గెలుపు నీదా... నాదా..." అన్నట్టుగా హోరాహోరీ పోటీ కనిపించింది. కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీగా గుమికూడిన కార్యకర్తలు ప్రతి రౌండ్ ఫలితాన్ని ఆసక్తిగా వీక్షించారు. మొదటి రౌండ్ నుంచే కాంగ్రెస్ ఆధిక్యం చూపించినప్పటికీ చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది. తుదికి 11 వార్డుల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పాలనపై పూర్తి పట్టు సాధించింది. ఫలితాలు వెలువడగానే కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. గెలిచిన అభ్యర్థులు ర్యాలీలు నిర్వహించి వెంకటేశ్వర స్వామి సన్నిధికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పటాకులు కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాలుగు వార్డుల్లో గెలుపొందగా, బీజేపీ మూడు వార్డుల్లో విజయాన్ని నమోదు చేసింది. అయినప్పటికీ స్పష్టమైన మెజారిటీ కాంగ్రెస్‌కే దక్కడంతో చేవెళ్ల తొలి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన మార్కును చాటుకుంది.

**మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు**

కాంగ్రెస్ విజేతలు.. మాధవి యాదిరెడ్డి (4 వ వార్డు), సుచిత్ర బల్వంత్ రెడ్డి (6 వ వార్డు), డి. గోపాల్‌రెడ్డి (8 వ వార్డు), తాళ్లపల్లి నర్సింలు (9 వ వార్డు), మధుసుధన్ రెడ్డి (11 వ వార్డు), కాసుల రాము గౌడ్ (13 వ వార్డు), మద్దెల శ్రీను (14 వ వార్డు), బండారి శైలజా ఆగిరెడ్డి (15 వ వార్డు), దేవర సమతా వెంకట్ రెడ్డి (16 వ వార్డు), ఎం. కృష్ణ నాయక్ (17 వ వార్డు), మంగళ కళ్యాణి యాదగిరి (18 వ వార్డు).

**బీఆర్ఎస్ విజేతలు..**

దూత మల్లేష్ (1 వ వార్డు), డప్పు సువర్ణ చందు (2 వ వార్డు), శ్రీనివాస్ రెడ్డి (5 వ వార్డు), కుర్వ మంగమ్మ మల్లేష్ (7 వ వార్డు).

**బీజేపీ విజేతలు.**

కరికే మీనాక్షి సత్యనారాయణ (3 వ వార్డు), పెద్దోళ్ల దయాకర్ (10 వ వార్డు), మీనాక్షి సత్యనారాయణ రెడ్డి (12 వ వార్డు).

# ఘనంగా సీనియర్ న్యాయవాది రాజేష్ కుమార్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి సీనియర్ న్యాయవాది రాజేష్ కుమార్ జన్మదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సహచర న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కూకట్‌పల్లి బార్ అసోసియేషన్, పలు బార్ కమిటీలకు వైస్ ప్రెసిడెంట్‌గా, జాయింట్ సెక్రటరీగా రాజేష్ కుమార్ అందించిన సేవలను సభ్యులు గుర్తు చేసుకున్నారు. బార్ అభివృద్ధికి, న్యాయవాదుల సంక్షేమానికి ఆయన చేసిన కృషిని ప్రశంసించారు. అనంతరం రాజేష్ కుమార్ మాట్లాడుతూ తనపై చూపిన ప్రేమాభిమానాలకు న్యాయవాదులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి ఆశీస్సులు, మద్దతు ఇలాగే కొనసాగితే రాబోయే బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జనరల్ సెక్రటరీగా సేవలందించడానికి సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. ఎల్లప్పుడూ న్యాయవాదుల సేవలో ఉంటానని సోదర భావంతో పేర్కొన్నారు.

# ఆల్ ఇండియా పబ్లిక్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా పుచ్చకాయల కిరణ్ కుమార్ నియామకం

**- సామాజిక సేవా కార్యక్రమాల్లో అంకితభావంతో పని చేయాలి**

**- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** ఆల్ ఇండియా పబ్లిక్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా పుచ్చకాయల కిరణ్ కుమార్ నియమితుడైన సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కిరణ్ ను అభినం ఓదిస్తూ, ప్రజల హక్కుల పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడిగా ప్రజల హక్కులను పరిరక్షించడం, అవసరమైన వారికి న్యాయ సహాయం అందించడం, సామాజిక, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అత్యవసర పరిస్థితుల్లో సహాయ కార్యక్రమాలను సమన్వయం చేయడం సమాజంలోని అన్ని వర్గాలతో బలమైన భాగస్వామ్యాన్ని నిర్మించడం ప్రధాన లక్ష్యాలుగా న్యాయం కోసం నిలబడటం, ప్రజలకు అండగా ఉండటం, మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.

# అంబీర్ చెరువు అభివృద్ధి కోసం సైబరాబాద్ కమిషనర్‌కు వినతిపత్రం



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** ప్రగతి నగర్‌లో ఉన్న అంబీర్ చెరువు సమగ్ర అభివృద్ధి కోసం లేక్ వ్యూ కాలనీ, ఆదిత్య నగర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల నివాసులు కలిసి సైబరాబాద్ కమిషనర్ సృజన ఐఏఎస్ కి శుక్రవారం వినతిపత్రం అందించారు. స్థానికులు వివరించిన సమస్యలను కమిషనర్ శ్రద్ధగా ఆలకించి, అంబీర్ చెరువు అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, చెరువును స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంబీర్ లేక్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాంబశివరావు, లేక్ వ్యూ కాలనీ ప్రతినిధులు రామచంద్రరావు, ధనలక్ష్మి, గోవిందరాజు, ఆదిత్య నగర్ ప్రతినిధి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో చేనేత హస్తకళ ఉత్పత్తుల మేళ





**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో బెల్లం మాధవి ఆధ్వర్యం లో తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత పెంపొందించడానికి తెలంగాణ ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ సావిత్రి భాయ్ విమెన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో మహిళా పారిశ్రామిక వేత్తల చేనేత హస్తకళ ఉత్పత్తుల మేళ శుక్రవారం నుండి వారం రోజులు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా కాటన్, సూపర్ నెట్,కోట సారీస్, చందేరీ సారీస్, జ్యూట్ బాగ్స్,అరటినార చీరలు,సిరి ధాన్యాలు, తినుబండారాలు,బొమ్మలు ,ఎంబ్రా యిడరీ బ్లౌస్స్, కార్పెట్స్ మొదలైన స్టాల్స్ మహిళల కోసం ఏర్పాటు చేయడం జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గురువు అమృత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో వినాయక కౌతం, సృహరి స్తోత్రం,అదిగో అల్లదిగో, శివస్తుతి, బ్రహ్మాంజలి,ఆనంద తాండవం,భైరవి శతకం, నర్సింహా కౌతం,బాలగోపాలా తరంగం మొదలైన అంశాలను పూజ,వామిక, సర్కారీ,హాసిని, రాధికా,అమృత,దివ్య, లాస్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయంలో ముద్దం నరసింహ యాదవ్ ప్రత్యేక పూజలు



**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి 262 డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శుక్రవా రం ఉదయం కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోస ం స్వామివారి ఆశీస్సులు కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దం ఆనంద్ యాదవ్, మల్లేష్ యాదవ్ (రాజు), మాధవ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల కౌంటింగ్

## - సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్ ఐపీఎస్

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ లో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసింది. కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని ఎల్లంపేట మున్సిపాలిటీకి సంబంధించిన డబీల్‌పూర్ భారత్ బైబిల్ కాలేజీ కౌంటింగ్ కేంద్రం,అలాగే అలియాబాద్ మున్సిపాలిటీకి సంబంధించి మజీద్‌పూర్ టి శ్రీ చైతన్య స్కూల్ లో కౌంటింగ్ నిర్వహించారు. అలాగే శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీకి సంబంధించి జెడ్పీహెచ్ఎస్ ఇస్నాపూర్ కౌంటింగ్ కేంద్రంలోనూ, గడ్డపోతారం మున్సిపాలిటీకి సంబంధించి గడ్డపోతారం జెడ్పీహెచ్ఎస్ కౌంటింగ్ కేంద్రంలోను, ఇంద్రేశం మున్సిపాలిటీకి సంబంధించి పెదకంజర్ల సోషల్ వెల్ఫేర్ స్కూల్ హాల్లో కౌంటింగ్ నిర్వహించారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా కౌంటింగ్ ముగిసింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఈ నెల 16వ తేదీ వరకు అమల్లో ఉంటుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. మున్సిపల్ ఎన్నికల బందోబస్తు విధుల్లో పాల్గొన్న పోలీస్ సిబ్బందిని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అభినందించారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరిస్తారని మరో మరో ప్రజలు నిరూపించారు

## -ప్రజాపాలనకు ఈ ఎన్నికల ఫలితాలు ఓ మైలురాయిగా నిలిచాయి

## - టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తారని నిరూపించిన ఫలితాలు శుక్రవారం జరిగిన మున్సిపల్ ఎన్నికలు అని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బుధవారం జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించిన సందర్భంగా కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ లో శేరీ సతీష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచి, బాణా



సంచా కాల్చి ఒకరికొకరు అభినందనలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, వారి అభిమానమే పార్టీని గెలిపించిందన్నారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయాన్ని సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వశీ చేపట్టిన ప్రజాపాలనకు ప్రజల ఆదరణ ఉందన్నదానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనం అన్నారు. థండర్ మెజార్టీ ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై మరో మారు తమ అభిమానాన్నిచాటుకున్నారన్నారు. ప్రజాపాలనకు ఈ ఎన్నికల ఫలితాలు ఓ మైలురాయిగా నిలిచాయన్నారు. ఎన్నికల సందర్భంగా పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేందుకు సీఎం చిత్తశుద్ధితో ఉన్నారని రమేష్ పేర్కొన్నారు. జెండాను చేత పట్టుకుని కాంగ్రెస్ జిందాబాద్, రేవంత్ రెడ్డి జిందాబాద్, రాహుల్ గాంధీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయంపై హర్షం

**తలకొండపల్లి ఫిబ్రవరి13 (ప్రజాజ్యోతి):** కోడంగల్ నియోజకవర్గంలో 3మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మూడుకి మూడు మున్సిపాలిటీ చైర్మన్లను కైవసం చేసుకున్నాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలోని మూడుకు మూడు మున్సిపల్ చైర్మన్‌గా ఏకపక్షంగా గెలిచిన శుభ సందర్భంగా తిరుపతి రెడ్డిని వారి నివాసంలో కలిసినట్లు గుజ్జుల మహేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఆసిఫ్ ఆలీ,తలకొండపల్లి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల మహేష్,నాయకులు సాయికుమార్ తదితరులున్నారు.



# మొయినాబాద్ మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థులు ఘన విజయం

## - పార్టీ టికెట్ దక్కకపోయినా ఐదు స్థానాల్లో సత్తా చాటిన అభ్యర్థులు





**మొయినాబాద్ : ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆసక్తికర ఫలితాలు వెలువడ్డాయి. ప్రధాన పార్టీల టికెట్ దక్కకపోయినా స్వతంత్ర అభ్యర్థులు ఐదు వార్డుల్లో ఘనవిజయం సాధించారు. 3వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి బిల్లపాటి కవిత ఎల్లేష్ 344 ఓట్లతో గెలుపొందగా, బీఆర్ఎస్ అభ్యర్థి మాల యాదయ్య 235 ఓట్లు పొందారు. 11వ వార్డులో అమ్డాపూర్ మహేష్ 399 ఓట్లతో విజయం సాధించగా, బీఆర్ఎస్ అభ్యర్థి అమ్డాపూర్ సునీల్ 377 ఓట్లకు పరిమితమయ్యారు. 13వ వార్డులో గడ్డం లక్ష్మీ వెంకట్ రెడ్డి 357 ఓట్లతో గెలిచారు; బీజేపీ అభ్యర్థి గుమ్మాల శ్రావణి సీతారాం రెడ్డి 276 ఓట్లు సాధించారు. 21వ వార్డులో గౌర అనసూయ యాదగిరి 349 ఓట్లతో గెలుపొందగా, ప్రత్యర్థి సిద్దెంతి స్వప్న నరసింహ గౌడ్ 213 ఓట్లు పొందారు. 22వ వార్డులో గరుగు రాజు ముదిరాజ్ 515 ఓట్లతో విజయం సాధించగా, బీజేపీ అభ్యర్థి గున్నాల గోపాల్ రెడ్డి 309 ఓట్లకు పరిమితమయ్యారు. ఈ ఫలితాలు స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారి తీసే అవకాశముంది.





# ఆన్‌లైన్‌లో రైతులకు అందని యూరియా

## - తలకొండపల్లి మండల కిసాన్ సంఘం అధ్యక్షుడు జీనుకుంట్ల కృష్ణ గౌడ్.

**తలకొండపల్లి ఫిబ్రవరి12 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందాలనే ఉద్దేశంతో ఫెర్టిలైజర్ అప్ ద్వారా యూరియా రైతులు బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు. కానీ గత వారం రోజుల్లో ఈ యాప్ లో యూరియా స్టాక్ చూపించటం లేదని తలకొండపల్లి మండల కిసాన్ సంఘం అధ్యక్షుడు జీనుకుంట్ల కృష్ణ గౌడ్ అన్నారు. గత ఖరీఫ్ సీజన్లో కూడా ఇదే రకంగా యూరియా దొరకక అనేక మంది మండల రైతులు పంట దిగుబడులు గణనీయంగా కోల్పోయారన్నారు. ఈ యాసంగి సీజన్లో కూడా ఇదే పరిస్థితి ఎదురవుతుందని రైతులకు కావలసిన యూరియా సకాలంలో అందించాలని తలకొండపల్లి మండల కిసాన్ సంఘం అధ్యక్షుడు జీనుకుంట్ల కృష్ణ గౌడ్ డిమాండ్ చేసారు. యూరియా సకాలంలో అందించకపోతే త్వరలో రైతులతో మండల కేంద్రంలో ఆందోళన చేయవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ప్రజాజ్యోతి కథనానికి 'ఫారెస్ట్' అధికారుల స్పందన







**తలకొండపల్లి ఫిబ్రవరి13 (ప్రజాజ్యోతి):** ప్రజాజ్యోతి దినపత్రికలో గురువారం 'పచ్చని చెట్లపై గొడ్డలి వేటు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఫారెస్ట్ అధికారులు స్పందించారు. తలకొండపల్లి–మిడ్జిల్ రహదారి మార్గంలో వెల్జాల్ గ్రామ సమీపంలో రహదారికి ఇరువైపులా ఉన్న చెట్ల నరికివేతను ప్రజాజ్యోతి దినపత్రికలో వచ్చిన కథనానికి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎండి అన్వర్ హుస్సేన్ ఖాన్ తమ సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించారు. చెట్లను నరికిన వారిపై చర్యలు చేపడతామని వారు తెలిపారు. వెల్జాల్ గ్రామ పరిధి నుంచి సంగాయిపల్లి గేటు ప్రాంతం వైపు అనేక చెట్లతో పాటు చెట్ల కొమ్మలు సైతం నరికివేతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. చెట్లు నరకడానికి కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ లేదా ట్రీ ఆఫీసర్ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరి తీసుకోవాలని నిబంధనలు పాటించని వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ అధికారి హెచ్చరించారు. పచ్చదనాన్ని పెంచేందుకు ప్రభుత్వం కొట్లాది రూపాయలు వెచ్చించి హరితార కార్యక్రమాన్ని చేపడుతుంటే కొంతమంది ఇష్టానుసారం వ్యవహరించడం పట్ల చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. పచ్చదనంలో భాగంగా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి ప్రభుత్వ, ప్రవేట్ ఖాళీ స్థలాలతో పాటు పోలాల చెరువు గట్లపై మొక్కలు నాటే ప్రక్రియ చేపడుతున్నట్లు వారు తెలిపారు. అవి పెరిగి పెద్దయిన తరువాత విద్యుత్ తీగలు అడ్డువస్తున్నాయని అనేక కారణాలతో ప్రైవేట్ వ్యక్తులు తమ ఇష్టానుసారం అడ్డు అదుపు లేకుండా చెట్లు నరికివేత పట్ల వారు మండిపడ్డారు. తలకొండపల్లి–మిడ్జిల్ రహదారి ప్రాంతంలో 50 సంవత్సరాల ఏండ్ల పైబడిన చెట్లు కొమ్మలు నరికివేతకు గురైనట్లు వారు తెలిపారు. అనుమతి లేకుండా చెట్లు నరికితే చట్టపరంగా చర్యలు తిసుకుంటామని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎండి అన్వర్ హుస్సేన్ ఖాన్ తెలిపారు. రాంపూర్ గ్రామ పంచాయతీకి సంబంధించిన సంగాయిపల్లి


ప్రజాజ్యోతి

13 Feb 2026 - Page 1

పచ్చని చెట్లపై గొడ్డలి వేటు

- తలకొండపల్లి-మిడ్జిల్ ప్రధాన రహదారి ఇరువైపులా చెట్లు నరికివేత
- వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్న ప్రవేటు కంపెనీ యాజమాన్యం
- పట్టించుకోని ఉన్నతాధికారులు

గ్రామ సమీప ప్రాంతంలో బయోగ్యాస్ కోసం విద్యుత్ లైన్ అమర్చేక్రమంలో చెట్లు నరికివేతకు గురైనట్లు పూర్తి సమాచారంతో సోమవారం అందజేస్తామని ఫారెస్ట్ అధికారి తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరు చెట్లు నరికిన అట్టి వారిపై జరిమానాలతో పాటు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

**జీపీ అధికారులు పలుమార్లు వినతి**

వెల్జాల్ గ్రామ సమీపంలో పైన తెలిపిన చెట్ల నరికివేత విషయం పట్ల రోడ్డుకు ఇరువైపులా చెట్లు నరికివేత సంఘటనను గ్రామ జిపి అధికారులు ఇటీవల తలకొండపల్లి మండల ఉన్నతాధికారులు తహసీల్దారు, ఎంపీడీవోలతో పాటు విద్యుత్ అధికారికి సమాచారం అందించినట్ల వెల్జాల్ గ్రామ అధికారులు పేర్కొన్నారు...

# మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల పూర్తి ఫలితాలు వెల్లడి

**మొయినాబాద్ :ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీలో జరిగిన వార్డు కౌన్సిలర్ ఎన్నికల ఫలితాలను అధికారులు అధికారికంగా ప్రకటించారు. మొత్తం 26 వార్డులకు గాను వివిధ రిజర్వేషన్ కేటగిరీల కింద మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు సాధారణ వర్గాలకు కేటాయించిన స్థానాల్లో అభ్యర్థులు విజయం సాధించారు. 1వ వార్డు (బీసీ–మహిళ)లో సదువు శ్రీలత (బీఆర్ఎస్), 2వ వార్డు (బీసీ–మహిళ)లో బేగం బీ (కాంగ్రెస్), 3వ వార్డు (ఎస్సీ–మహిళ)లో బిల్లపాటి కవిత (స్వతంత్ర) గెలుపొందారు. 4వ వార్డు షాబాద్ కిషన్ (బీజేపీ), 5వ వార్డు సమరేందర్ రెడ్డి (కాంగ్రెస్), 6వ వార్డు ఎం. మాణిక్యం (బీఆర్ఎస్) విజయం సాధించారు. 7వ వార్డు చాకలి యాదగిరి (కాంగ్రెస్), 8వ వార్డు మంచే శంకరయ్య (బీఆర్ఎస్), 9వ వార్డు ముదిగొండ ప్రభాకర్ యాదవ్ (బీజేపీ), 10వ వార్డు పల్లగొల్ల విజయలక్ష్మి (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. 11వ వార్డు మద్యపాగ మహేష్ (స్వతంత్ర), 12వ వార్డు అవురం విక్రమ్ రెడ్డి (కాంగ్రెస్), 13వ వార్డు గడ్డం లక్ష్మి (స్వతంత్ర) విజయం సాధించారు. 14వ వార్డు కర్రోల్ల శ్రీధర్, 15వ వార్డు అప్పాల సంధ్య (ఇద్దరూ బీఆర్ఎస్), 16వ వార్డు జంగం గీత వనజాక్షి (కాంగ్రెస్), 17వ వార్డు పి. పావని (బీఆర్ఎస్), 18వ వార్డు చెగూర్ అరుణ (కాంగ్రెస్)గెలుపొందారు. 19వ వార్డు కే. జగపతి బాబు (బీజేపీ), 20వ వార్డు గునుగుర్తి శిరీష (బీఆర్ఎస్), 21వ వార్డు జి. అనసూయ (స్వతంత్ర), 22వ వార్డు జి. రాజు, 23వ వార్డు కే. ప్రియాంక (స్వతంత్ర), 24వ వార్డు షేక్ వజీద్ (కాంగ్రెస్), 25వ వార్డు డి. సోనియా (కాంగ్రెస్), 26వ వార్డు పి. మమతా రెడ్డి (బిజెపి)గెలుపొందారు. ఈ ఫలితాలతో మున్సిపాలిటీలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మరియు స్వతంత్ర అభ్యర్థుల మధ్య సమతుల్య ప్రతినిధిత్వం ఏర్పడింది.

# పురాతనమైన ఆలయాలే ప్రసిద్ధి నిలయాలు



## - చుక్కాపూర్ సర్పంచ్ మ్యాకం వీరేశలింగం

**తలకొండపల్లి ఫిబ్రవరి13 (ప్రజాజ్యోతి):** పురాతనమైన ఆలయాలే ప్రసిద్ధి నిలయాలుగా నిలుస్తున్నాయని చుక్కాపూర్ సర్పంచ్ మ్యాకం వీరేశలింగం అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో వెలసిన పురాతన శ్రీ రామలింగేశ్వర పర్వతవర్ధిని దేవాలయం పునర్నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం, గ్రామ ప్రజలు, యువకులు శుక్రవారం పర్యవేక్షణలో వెలికితీసారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయాన్ని ఎవ్వరు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వదిలి వేయడంతో దేవాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. గ్రామానికి చెందిన మాకం అంజయ్య తండ్రి పెద్దవీరయ్య దేవాలయం దుస్థితిని గమనించి పునర్నిర్మాణం కొరకు ముందుకు వచ్చారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో శివపార్వతుల కల్యాణమహోత్సవాన్ని జరిపించేందుకు ముందుకు వచ్చారు. అంజయ్యకు గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం, గ్రామ ప్రజలు, యువకులు, భక్తులు సహాయ సహకారాలు అందించేందుకు పూనుకున్నట్ల సర్పంచ్ తెలిపారు. ఏది ఏమైనా పురాతన దేవాలయం పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో ప్రజలు సంతోషాన్ని, ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆలయ పునర్నిర్మాణంలో తమ వంతు సహాయం అందించడానికి ముందుకు వస్తున్నారు. ఆదివారం ఉదయం 11.35 గంటలకు జరిగే స్వామివారి కల్యాణమహోత్సవంలో ప్రజలు, భక్తులు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు తదితరులున్నారు.

# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు ఘనంగా



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 13. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి డి. యాదగిరి అన్నా, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు కావేటి మల్లికార్జున యాదవ్, కూకట్‌పల్లి ఏ బ్లాక్ మైనారిటీ అధ్యక్షుడు షాహెన్షా, ముస్తాఫ్ అలీ మైనారిటీ అధ్యక్షుడు పాల్గొన్నారు. అలాగే ఎన్ఎస్‌యూఐ ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు అర్వింద్ గౌడ్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వెంకటేష్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సలీమ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనకరాజు యాదవ్, శ్రీను, ఘౌస్, సాజిద్, అస్లాం పాషా, షబ్బీర్, రమణ, సందీప్, బాబా భాయ్, అక్తర్, సయీద్, అజీమ్, అక్బర్, చిన్న, జానిక్రామ్, వెంకన్న, సమత, అజర్, మట్టి గోపాల్, దశరథ్, సాంబయ్య, సత్ అన్న తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ఐక్యతను చాటుతూ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

# మొయినాబాద్ యెన్కెపల్లి 9వ వార్డ్ కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్‌కు ఘన సన్మానం



**మొయినాబాద్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** యెన్కెపల్లి 9వ వార్డ్ కౌన్సిలర్‌గా ముదిగొండ ప్రభాకర్ యాదవ్ విజయం సాధించిన సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. యెన్కెపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి సాయి రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామ పెద్దలు, యువకులు కలిసి శాలువా కప్పి పూలమాలలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపల్లి సాయి రెడ్డి మాట్లాడుతూ ప్రభాకర్ యాదవ్ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మంగలి బాల్ రాజ్, అల్లం మహేష్ గౌడ్, కుమ్మరి వెంకటేష్, సాయి, రవి, కుమ్మరి శ్రీకాంత్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.

# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని జయప్రదం చేయండి



**తలకొండపల్లి ఫిబ్రవరి13 (ప్రజాజ్యోతి):** బంజారా గిరిజన సాంస్కృతిక, వారసత్వాన్ని ప్రదర్శిస్తూ తలకొ ండపల్లి మండలంలోని అన్ని గిరిజన తాండాలలో 14,15 తేదీలలో శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని జయప్రదం చేయాలని తలకొండపల్లి మండల పరిధిలోని పుల్ సింగ్ తాండా ఉప సర్పంచ్ సురేష్ పిలుపునిచ్చారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని ఆదివారం ప్రతి తండాలో జయప్రదం చేస్తూ గిరిజన సంస్కృతిక కార్యక్రమాలతో పాటు పోగుబండారాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహిస్తూ సేవలాల్ మహారాజ్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలని వారు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బంజారా జాతీ ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ కాబట్టి ఆయన చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకొని తమ గ్రామాలలో తెలియని వారికి తేలియచెప్పి సేవాలాల్ మహారాజ్ చరిత్ర విస్తరింప చేయాలని వారు కోరారు. ఆదివారం 15న మండలంలో పెద్ద ఎత్తున సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలని అందరూ గిరిజన సోదరి సోదరీమణులు పాల్గొనాలని కోరారు..

## మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ



**తాండూరు ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :–** తాండూరు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడంతో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డిని కలిసిన చెన్గెస్ పూర్ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ గూడెపు శ్రీనివాస్ పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నమ్మకమైన వ్యక్తిగా పనిచేస్తూ కాంగ్రెస్ విజయానికి ఎంతో శ్రమించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు ఉన్నారు.

## రెండు రోజుల పాటు మర్పల్లి రైల్వే గేట్ మూసివేత



**మర్పల్లి ఫిబ్రవరి 13 :ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో ఉన్నటువంటి గేటును తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో ట్రాక్ మరమ్మతులు చేపడుతున్న సందర్భంగా శనివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం సాయంత్రం 6 గంటల వరకు రైల్వే గేటును పూర్తిగా మూసివేస్తున్నట్లు తెలిపారు కావున ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలన్నారు

## కొడంగల్ మున్సిపల్ కాంగ్రెస్ కైవసం

### ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం

### అభివృద్ధ్యే లక్ష్యంగా పనిచేస్తాం

### కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి నందారం ప్రశాంత్ గుప్తా



**కొడంగల్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 12 వార్డులకు ఎన్నికలు నిర్వహించగా 10 వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోగా ఒకటి బిఆర్ఎస్ , ఒకటి ఎంఐఎం గెలుపొందాయి. కొడంగల్ మున్సిపల్ లో పది వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నందారం ప్రసాద్ గుప్తా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ఓటర్ల అందరికీ ముందుగా ధన్యవాదాలు తెలుపుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయమని, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని కొడంగల్ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి పరచి కొడంగల్ మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా నిలబెడతామని తెలుపుతూ మరొక్కసారి కొడంగల్ ప్రజలందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# పరిగి మున్సిపల్ ఎన్నికలలో వార్డులలో విజేతలు

### -మొత్తం 18 వార్డుల్లో బీఆర్ఎస్ 8, కాంగ్రెస్ 8, స్వతంత్ర 2 అభ్యర్థులు గెలుపు

**పరిగి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** పరిగి మున్సిపాలిటీకి జరిగిన వార్డు సభ్యుల ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. మొత్తం 18 వార్డులకు గాను బీఆర్ఎస్ 8, కాంగ్రెస్ 8, స్వతంత్ర అభ్యర్థులు 2 గెలుపొందారు. వివిధ వర్గాలకు రిజర్వ్ చేయబడిన స్థానాల్లో అభ్యర్థులు విజయం సాధించారు. వార్డు–1లో బీసీ (మహిళ) స్థానంలో కుర్వా అక్కమ్మ (స్వతంత్ర) గెలుపొందగా, వార్డు–2లో బీసీ (సాధారణ) స్థానంలో మొల్లా ఆరిఫ్ అలీ (కాంగ్రెస్) విజయం సాధించారు. వార్డు–3లో ఎస్టీ (సాధారణ) స్థానంలో ముడవత్ హన్మంతు (స్వతంత్ర) ఎన్నికయ్యారు. వార్డు–4లో అన్ రిజర్వ్ (సాధారణ) స్థానంలో శివనోళ్ల చంద్రకళ (బీఆర్ఎస్), వార్డు–5లో రిజర్వ్ (మహిళ) స్థానంలో షాహిదా బేగం (కాంగ్రెస్) గెలిచారు. వార్డు–6లో ఎండీ యూసుఫ్ (కాంగ్రెస్), వార్డు–7లో తుమ్మలబావి సునీత (బీఆర్ఎస్), వార్డు–8లో హబీబ్ యునిసా (కాంగ్రెస్) విజయం సాధించారు. వార్డు–9లో ఎస్సీ (మహిళ) స్థానంలో ముతుపురి లక్ష్మి (కాంగ్రెస్), వార్డు–10లో ఎస్సీ (సాధారణ) స్థానంలో బి. రవి కుమార్ (బీఆర్ఎస్) ఎన్నికయ్యారు. వార్డు–11లో ఎండీ అజాజ్ (కాంగ్రెస్), వార్డు–12లో వరల రవీంద్ర (బీఆర్ఎస్) గెలిచారు. వార్డు–13లో సమీనా బేగం (బీఆర్ఎస్), వార్డు–14లో అనేం సరిత (బీఆర్ఎస్), వార్డు–15లో మేడిగ్ అడ్డా శ్రీనివాస్ (బీఆర్ఎస్) విజయం సాధించారు. వార్డు–16లో కుడుముల రజిత (కాంగ్రెస్), వార్డు–17లో బాదం అఖిల (కాంగ్రెస్), వార్డు–18లో కె. నరేష్ (బీఆర్ఎస్) గెలుపొందారు. మొత్తం ఫలితాల్లో పూర్తి మెజారిటీ సీట్లు రాకపోవడంతో హంగ్ లేక ఇండిపెండెంట్లు మద్దతు అనే విధంగా రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి 8 స్థానాలు లభించగా, కాంగ్రెస్ పార్టీకి 8 స్వతంత్ర అభ్యర్థులు 2 స్థానాలలో విజయాలు సాధించారు.

# నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు చెప్పిన మాజీ ఎమ్మెల్యే

### -ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం

### -తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి

**తాండూరు ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :–** తాండూరు మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి గుర్తు చేశారు. శుక్రవారం రోజు జరిగిన మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల ఫలితాలలో విజయం సాధించిన నూతన కౌన్సిలర్లను లను తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులలో నూతన కౌన్సిలర్ గా విజయం సాధించిన 1వ వార్డు కౌన్సిలర్ గా ధనసిరి నాగలక్ష్మి, 6వ వార్డ్ కౌన్సిలర్ గా బోయ అనిల్, 7వ వార్డు కౌన్సిలర్ గా ఇర్షాద్, 8వ వార్డ్ కౌన్సిలర్ గా జావీద్, 9వ వార్డ్ కౌన్సిలర్ గా పట్లోళ్ళ దీప నర్సిములు, 13వ వార్డు కౌన్సిలర్ గా కొర్ర సురేష్, 20వ వార్డు కౌన్సిలర్ గా నవీన, 25వ వార్డు కౌన్సిలర్ గా నసీరాబాను, 31వవార్డు కౌన్సిలర్ గా యోగానంద్, 32వ వార్డు కౌన్సిలర్ గా ఉమామహేశ్వరి, 34వ వార్డు కౌన్సిలర్ గా పటేల్ సుప్రిత, 36వ వార్డ్ కౌన్సిలర్ గా రూప పాటిల్ లను అభినందించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నూతనంగా విజయం సాధించిన కౌన్సిలర్లు, పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు ఉన్నారు.



# వికారాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు మెజారిటీ

### -చైర్మన్‌గా గడ్డం అనన్యకు దారి సుగమం



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి13(ప్రజా జ్యోతి):** వికారాబాద్ మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం సాధించింది. మొత్తం 34 వార్డులకు గాను కాంగ్రెస్ 17 స్థానాలు గెలుచుకుని మ్యాజిక్ ఫిగర్‌ను అందుకుంది. బీఆర్ఎస్ 11 వార్డులు, బీజేపీ 4, ఎంఐఎం 1, ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సొంత నియోజకవర్గమైన వికారాబాద్ మున్సిపాలిటీలో ఈసారి ఎన్నికలు అత్యంత రసవత్తరంగా సాగాయి. స్పీకర్ కుమార్తె గడ్డం అనన్యను చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుంచే పోరు హోరాహోరీగా మారింది. వార్డుల వారీగా అధికార కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చింది. జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తన వర్గాన్ని కట్టుదిట్టంగా కాపాడుతూ అభ్యర్థులు చేజారకుండా కృషి చేశారు. మరోవైపు స్పీకర్ నియోజకవర్గం కావడంతో కాంగ్రెస్ నాయకత్వం ఎక్కువ సంఖ్యలో ఏకగ్రీవాలు సాధించేందుకు ప్రయత్నించినప్పటికీ పలు వార్డుల్లో ఉత్కంఠభరిత పోటీ నెలకొంది. అయితే చివరికి మ్యాజిక్ ఫిగర్‌కు సరిపడా స్థానాలు సాధించిన కాంగ్రెస్ పార్టీ, మున్సిపల్ పాలనపై పట్టు సాధించింది. దీంతో గడ్డం అనన్య వికారాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం ఖాయంగా మారింది. మొత్తంగా వికారాబాద్ మున్సిపాలిటీ ఫలితాలు జిల్లా రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. గెలుపొందిన పార్టీల అభ్యర్థులు: 1వ వార్డు కాంగ్రెస్‌అనంత రెడ్డి (ఏకగ్రీవం), 2 వ వార్డు కాంగ్రెస్ ఎరుకల సుధాకర్, 3వ వార్డు బీఆర్ఎస్ తాహేరా బేగం, 4 వ వార్డు ఎంఐఎం సయ్యద్ షబ్బీర్ హుస్సేన్. 5 వ వార్డు బిజెపి స్రవంతి శ్యాం రెడ్డి, 6వవార్డు బిఆర్ఎస్ సభవత్ విజయ, 7 వ వార్డు కాంగ్రెస్ రామకృష్ణారెడ్డి, 8వ వార్డు బిఆర్ఎస్ పాండు ముదిరాజ్, 9 వ వార్డు బిఆర్ఎస్ బూర్గుపల్లి సుజాత, 10వ వార్డు కాంగ్రెస్ సుధాకర్ రెడ్డి, 11 వ వార్డు కాంగ్రెస్ గోరీ భాయి, 12 వ వార్డు బిఆర్ఎస్ అశోక్ 13వ వార్డు బిఅర్ఎస్, హరిప్రియ ప్రశాంత్, 14 వ వార్డు బిఅర్ఎస్ మంచన్పల్లి జ్యోతి సురేష్, 15వ వార్డు బిఆర్ఎస్ విజయలక్ష్మి (ఏకగ్రీవం), 16వ వార్డు ఇండిపెండెంట్ పుష్పలత శ్రీకాంత్. 17 వ వార్డు కాంగ్రెస్ గడ్డం అనన్య, 18 వ వార్డు కాంగ్రెస్ చిగుళ్లపల్లి రమేష్, 19 వ వార్డు బిఆర్ఎస్ జగదీశ్వరి మల్లేశం, 20 వ వార్డు కాంగ్రెస్ జైదుపల్లి లక్ష్మీ, 21 వ వార్డు కాంగ్రెస్ రమ్యజ్యోతి శ్రీకాంత్, 22 వ వార్డు కాంగ్రెస్ లంక లక్ష్మీకాంత్ రెడ్డి, 23 వ వార్డు కాంగ్రెస్ విశ్వనాథం రాఘవేందర్. 24 వ వార్డు బిజెపి రుచిత చరణ్ రెడ్డి, 25వ వార్డు కాంగ్రెస్ వినోద్, 26వ వార్డు బిఆర్ఎస్ కడియాల వేణుగోపాల్, 27 వ వార్డు కాంగ్రెస్ హరేకార్ రాకేష్, 28 వ వార్డు బిజెపి తాళింకాన లావణ్య సురేందర్, 29వ వార్డు కాంగ్రెస్ కాపు శశిరేఖ, 30వ వార్డు కాంగ్రెస్ కాకి విజయలక్ష్మి, 31 వ వార్డు కాంగ్రెస్ మల్లికార్జున్ గౌడ్, 32వ వార్డు కాంగ్రెస్ బాదం అనురాధ, 33 వ వార్డు బిజెపి అనీల్ యాదవ్, 34వ వార్డు బిఆర్ఎస్ అనంతలక్ష్మీ గౌడ్, 15వ వార్డు అభ్యర్థి ఏకగ్రీవం అయ్యి కాంగ్రెస్లో కలవడంతో పాటు, 16వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి కాంగ్రెస్ కండువా వేసుకోవడంతో మొత్తం 19 వార్డులలో విజయం సాధించి వికారాబాద్ మున్సిపల్ పీఠం చైర్ పర్సన్ గా గడ్డం అనన్య మార్గం సుగమం చేసుకుంది.



# మాజీ ఎమ్మెల్యే ఆనంద్ ను కలిసిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు

## - అభినందించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్







**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ని వికారాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో నూతనంగా ఎన్నికైన పలువురు వార్డు కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 3వ వార్డు (ఎన్నెపల్లి) కౌన్సిలర్ తహెరా బేగం, 8వ వార్డు (మద్గుల్ చిట్టెంపల్లి) కౌన్సిలర్ పాండు, 13వ వార్డు (ఆలంపల్లి) కౌన్సిలర్ హరిప్రియ ప్రశాంత్, 19వ వార్డు (రామయ్యగూడ) కౌన్సిలర్ ఆర్. జగదీశ్వరి మల్లేశం, 26వ వార్డు కౌన్సిలర్ కడియాల వేణుగోపాల్ ఆయనను కలసి ఆశీర్వాదాలు పొందారు. నూతనంగా ప్రజా ఆశీస్సులతో గెలుపొందిన కౌన్సిలర్లకు డాక్టర్ మెతుకు ఆనంద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజలకు నిబద్ధతతో సేవలు అందించాలని సూచించారు. వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణంతో పాటు వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఉమ్మడి కోడంగల్ నియోజకవర్గంలో మూడు మున్సిపాలిటీలు కైవాసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ

**-అభివృద్ధే లక్ష్యంగా పాలనాతో మున్సిపల్ ల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం**

**- నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎనుముల తిరుపతిరెడ్డి**

**- కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి:**



**కొడంగల్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుంది బి మోగించిందని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుమూల తిరుపతిరెడ్డి తెలుపుతూ ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గంలోని కోడంగల్ , కోస్గి , మద్దూరు మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో మూడు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ముఖ్య మంత్రి స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఎనుముల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిస్తుండడం అభినందనీయమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనకు ఇది నిదర్శనమని కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ప్రజలు ఆదరిస్తూ ఆశీర్వదిస్తున్నారని మున్సిపల్ ఎన్నికలే నిదర్శనం అని తెలుపుతూ కోడంగల్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తామని మున్సిపాలిటి లను ఆదర్శ మున్సిపాలిటీలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో శ్రీరామ్ రెడ్డి , అడ్వకేట్ సుధాకర్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలు మండలాల అధ్యక్షులు పలు గ్రామాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ప్రత్యామ్నాయ దారులు ఎంచుకోండి

## - సబ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ రాహుఫ్

మర్పల్లి ఫిబ్రవరి 13:ప్రజా జ్యోతి:మండల కేంద్రంలోని రైల్వే ట్రాక్ మరమత్తులు జరుగున్న సందర్భంగా మూడు రోజులు రైల్వే గేటు తాత్కాలికంగా నిలిపేస్తున్నారు కావున వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ రహూఫ్ పేర్కొన్నారు. కొత్త రూట్ల పట్ల అవగాహన లేకపోవడం వల్ల అనర్థాలు జరగొచ్చు కావున వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలలో జాగ్రత్తగా వెళ్లాలని రోడ్ల పట్ల అప్రమత్తంగా ఉండి అధికారులకు సహరించాలి విజ్ఞప్తి చేశారు



# డీలర్ సి రవి మృతి



**బషీరాబాద్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కొర్విచెడ్ గ్రామానికి చెందిన డీలర్ సి రవి మృతి చెందాడు. రవి అంటే కొర్విచెడ్ గ్రామ లో చాలా మంచి వ్యక్తి ఏ పండుగ అయినా అందరికీ సాయం చేసేవాడు చర్చిలకు గాని హనుమాన్ టెంపుల్ గాని వినాయక చవితి గాని అన్ని పండుగలకు చాలా సాయపడేవాడు అలాంటి వ్యక్తి మరణించడం చాలా బాధాకరమని గ్రామ ప్రజలు చెబుతాున్నారు. డీలర్ రవి భార్య సంగీత, కూతురు భాగ్యశ్రీ వారికి ప్రభుత్వము ఆర్థిక సాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# స్పీకర్ ప్రసాద్ కుమార్ ను కలిసిన మర్పల్లి మండల నాయకులు

**మర్పల్లి ఫిబ్రవరి 13: ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 19 వార్డులలో విజయం సాధించి వికారాబాద్ మున్సిపల్ పీఠం కైవసం చేసుకింది చైర్ పర్సన్ గా గడ్డం అనన్య గెలుపొందడం తో కోట మర్పల్లి మాజీ గ్రామ సర్పంచ్ మధుకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి కొంశేట్ పల్లి సర్పంచ్ రఫియోద్దిన్, స్పీకర్ ప్రసాద్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

# బిఆర్ఎస్ అభ్యర్థి వాణిశ్రీ యాదవ్ గెలుపు




**కొడంగల్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్** వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా రెండో వార్డు నుండి వాణిశ్రీ మధుసూదన్ రావు యాదవ్ బి ఆర్ఎస్ పార్టీ తరఫున బరిలో నిలిచి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పై 56 ఓట్ల మెజార్టీతో గెలిచారు. తన గెలుపుకు ఓట్లు వేసి గెలిపించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు . అన్ని విధాలుగా రెండో వార్డును అభివృద్ధి పరుస్తానని తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన తన వార్డు ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.

## 13వ వార్డులో భారీ మెజారిటీతో బీఆర్ఎస్ గెలుపు -- ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ



**పరిగి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధించిన మీర్ సమీనా తాహేర్ అలీ వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గత నెల రోజులుగా తనకు అండగా నిలిచి, ధైర్యాన్ని కల్పించి, భారీ మెజారిటీతో గెలిపించిన 13వ వార్డు సోదర సోదరీమణులకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. 18 వార్డులు కలిగిన పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో 2100 పైగా ఓటర్లు ఉండగా, అందులో 220కు పైగా మెజారిటీతో తనను గెలిపించినందుకు ప్రతి ఓటరికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి, అలాగే మద్దతు తెలిపిన ప్రతి కుటుంబానికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చుతానని, ఇకపై పార్టీలకు అతీతంగా ప్రతి కాలనీలో అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తన ప్రధాన బాధ్యతగా భావిస్తూ, నిరంతరం ప్రజల వెంటే ఉంటానని తెలిపారు.